RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 90 | ఆదివారం 2 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ (శనివారం) ప్రారంభించారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు.

2



### అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల

# నిరోధానికి చట్టం తెస్తాం

రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదిక

వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం

సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం ఈరోజు(శనివారం) జరిగి ంది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు.

వార్త 2లో





2

### ఉగ్రకుట్ర భగ్నం.. జైషే మహమ్మద్

## నెట్‌వర్క్‌లోని కీలక పాత్రధారి అరెస్ట్

పశ్చిమ బెంగాల్ పోలీసు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) ఉగ్ర కుట్రను భగ్నం చేసింది. ఇటీవలే అరెస్టయిన జైషే మహమ్మద్ (జేఈఎం) అనుమానిత ఉగ్రవాది మహమ్మద్ హమీమ్ మోండల్ స్నేహితురాలు అర్పిత సర్కార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి జార్ఖండ్‌లోని సాహెబ్‌గంజ్‌లో ఎస్టీఎఫ్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

### ఈ నెల 20 నుంచి..

## సీఎం రేవంత్ విదేశీ పర్యటన!



2

తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 8 వరకు దాదాపు 20 రోజుల పాటు వివిధ దేశాల్లో సీఎం పర్యటించనున్నారు. అమెరికా, యూకే సహా మరికొన్ని కీలక దేశాలకు ఆయన వెళ్లనున్నట్టు సమాచారం. అయితే ఆయా దేశాల్లోని కంపెనీల ప్రతినిధులు, అపాయింట్‌మెంట్‌ల నేపథ్యంలో సీఎం టూర్ షెడ్యూల్ ఆగస్టు 20–23 తేదీల మధ్య ఉండవచ్చని కూడా అధికార వర్గాల ద్వారా తెలిసింది.

2



### 55.90 అడుగులకు

## గోదావరి నీటిమట్టం.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది.

### 13 వేల మందితో థింసా నృత్యం

## నన్ను కదిలించింది: ప్రధాని మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ 13 వేల మంది గిరిజన విద్యార్థినిలు, మహిళలు థింసా నృత్యం చేశారు. థింసా నృత్యంపై ప్రధాని మోదీ శనివారం మధ్యాహ్నం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. '13 వేల మంది చేసిన థింసా నృత్యం నన్ను కదిలించింది. ఈ అపూర్వ స్వాగతం ఏపీ ప్రజల ఆత్మీయతకు ప్రతీక. సాంస్కృతిక వారసత్వాన్ని థింసా ప్రతిబింబించింది.

వార్త 2లో





2

### ఇథనాల్ బ్లెండింగ్ లేకపోతే

## పెట్రోల్ ధర రూ.125కు చేరేది: కేంద్రం

ఇథనాల్ బ్లెండింగ్ విధానాన్ని కేంద్రం మరోసారి సమర్థించుకుంది. ముడి చమురు బ్యారెల్ ధర 135 డాలర్లకు చేరిన రోజుల్లో ఇథనాల్ బ్లెండింగ్ లేకపోయి ఉంటే న్యూఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.125కు చేరేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.



### యువతరం కొత్త తరహాలో

## ఢిల్లీలో కదం తొక్కింది: కెటిఆర్

2

ప్రధాని నరేంద్ర మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితో పెట్టుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కొత్తతరానికి సమాజంపై ఎక్కువగా కమిట్ మెంట్ ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యువతరం కొత్త తరహాలో ఢిల్లీలో కదం తొక్కిందని కొనియాడారు.



2

## పతకాలు గెలిచిన అథ్లెట్లకు మోదీ శుభాకాంక్షలు

# అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తెస్తాం

### రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది

### అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదిక

### వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం

### సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం ఈరోజు(శనివారం) జరిగి ంది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం

విజయనగరం జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ (శనివారం) ప్రారంభించారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో ూాఖ్రా సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభించారు.కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభించారు. రూ.27 కోట్లతో పెంచలకోన-ఎర్రపాడు హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-4, రూ.933 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు.

## ఉగ్రకుట్ర భగ్నం.. జైషే మహమ్మద్ నెట్‌వర్క్‌లోని కీలక పాత్రధారి అరెస్ట్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ పోలీసు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ూఖీ) ఉగ్ర కుట్రను భగ్నం చేసింది. ఇటీవలే అరెస్టయిన జైషే మహమ్మద్ (జీవవీ) అనుమానిత ఉగ్రవాది మహమ్మద్ హమీమ్ మోండల్ స్నేహితురాలు అర్పిత సర్కార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి జార్ఖండ్‌లోని సాహెబ్‌గంజ్‌లో ఎస్టీఎఫ్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్‌కు తరలించారు.అనుమానిత ఉగ్రవాది హమీమ్ మోండల్‌ను గురువారం బర్ధమాన్ పట్టణంలోని ఒక పెద్ద ఇంట్లో ఎస్టీఎఫ్ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ (×ూ×) మద్దతుతో పనిచేస్తున్న ఒక పెద్ద ఉగ్ర నెట్‌వర్క్‌లో హమీమ్ కీలక పాత్ర పోషిస్తున్నాడని అధికారులు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ నాయకులతో పాటు పలువురు ముఖ్యమైన వీఐపీల సమాచారాన్ని సేకరించడం వారి టార్గెట్. దీని కోసం కొత్త వారిని రిక్రూట్‌మెంట్‌లో చేర్చుకోవడం, రాష్ట్రంలో ఉగ్ర కార్యకలాపాలకు ప్రణాళికలు రచించేందుకు సిద్ధమయ్యారు.దర్యాప్తులో భాగంగా హమీమ్, అర్పితల మధ్య క్రమం తరచూ జరిగిన వాట్సాప్ సంభాషణల (ఔప్ట్రఘ్రాూజుూజు జప్ట్రఘ్ం) వివరాలను అధికారులు సేకరించారు. పశ్చిమ బెంగాల్‌లోని కీలకమైన రాజకీయ నాయకులతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి, వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడానికి హమీమ్ ఈమెను ఒక సాధనంగా వాడుకున్నట్లు ఎస్టీఎఫ్ గుర్తించింది. అరెస్టు అనంతరం ఇద్దరినీ విచారిస్తున్న పోలీసులు, ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న మరికొందరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## ఇథనాల్ బ్లెండింగ్ లేకపోతే పెట్రోల్ ధర రూ.125కు చేరేది: కేంద్రం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇథనాల్ బ్లెండింగ్ విధానాన్ని కేంద్రం మరోసారి సమర్థించుకుంది. ముడి చమురు బ్యారెల్ ధర 135 డాలర్లకు చేరిన రోజుల్లో ఇథనాల్ బ్లెండింగ్ లేకపోయి ఉంటే న్యూఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.125కు చేరేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇథనాల్ బ్లెండింగ్ కారణంగా అప్పట్లో ప్రజలు లీటరుకు రూ.94.77 మాత్రమే చెల్లించారని తెలిపింది. లీటర్ పెట్రోల్‌లో 20 శాతం వరకూ ఇథనాల్ కలపడంతో పెరిగిన ముడి చమురు ధరల భారం నుంచి ప్రజలకు రక్షణ లభించిందని పేర్కొంది. ధరలు పతాకస్థాయిలో ఉన్నప్పుడు లీటరుకు రూ.30 వరకూ ప్రజలకు ఆదా అయ్యిందని తెలిపింది.ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మొదలైన తరువాత దాదాపు 75 రోజుల పాటు ఇంధన ధరలు స్థిరంగానే ఉన్నాయని కేంద్రం పేర్కొంది. మే నెలలో లీటరుకు రూ.7.5 చొప్పున పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ20 పెట్రోల్ (91-ఆక్టేన్) ధర ఢిల్లీలో రూ.102.12గా ఉందని, 100-ఆక్టేన్ పెట్రోల్ ధర రూ.169గా ఉందని పేర్కొంది. పేదల కోసం ఉద్దేశించిన ధాన్యాన్ని ఇథనాల్ ఉత్పత్తికి మళ్లిస్తున్నారన్న ఆరోణలను కూడా కేంద్రం తోసిపుచ్చింది.ఇథనాల్ బ్లెండింగ్ విధానాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో దశలవారీగా ప్రవేశపెట్టామని కూడా పెట్రోలియం శాఖ చెప్పింది. ఉత్పత్తి సామర్థ్యం, మౌలిక వసతులకు అనుగుణంగా ఈ విధానాన్ని అంచలంచెలుగా ప్రవేశపెట్టామని పేర్కొంది. ఈ10 ఇంధనానికి అనువుగా రూపొందించిన బీఎస్-3, బీఎస్-4, బీఎస్-6 వాహనాల్లో ఈ20 పెట్రోల్ వాడినప్పుడు మైలేజీ వాహన కేటగిరీని బట్టి 2-6 శాతం మేర తగ్గొచ్చని తెలిపింది. అయితే, ఈ వాహనాల మైలేజీ 3-5 శాతం మేర తగ్గే అవకాశం ఉందని పెట్రోలియం శాఖ గతంలో రాజ్యసభలో వెల్లడించింది.

## ఈ నెల 20 నుంచి.. సీఎం రేవంత్ విదేశీ పర్యటన!

హైదరాబాద్

తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 8 వరకు దాదాపు 20 రోజులపాటు వివిధ దేశాల్లో సీఎం పర్యటించనున్నారు. అమెరికా, యూకే సహా మరికొన్ని కీలక దేశాలకు ఆయన వెళ్లనున్నట్టు సమాచారం. అయితే ఆయా దేశాల్లోని కంపెనీల ప్రతినిధులు, అపాయింట్‌మెంట్‌ల నేపథ్యంలో సీఎం టూర్ షెడ్యూల్ ఆగస్టు 20-23 తేదీల మధ్య ఉండవచ్చని కూడా అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ పర్యటనలో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడి సంస్థలు, ప్రవాస భారతీయులతో సీఎం సమావేశాలు నిర్వహించనున్నారు. ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, సెమీ కండక్టర్లు, ఎలక్ష?ట్రనిక్స్ తయారీ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం టూర్ ఉండొచ్చని సమాచారం. అమెరికాలో చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ కంపెనీలతో, లండన్‌లో గ్లోబల్ ఫైనాన్షియల్ ఇన్వెస్టర్లు, విద్యా సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపే అవకాశం ఉంది. అలాగే గతంలో విదేశీ పర్యటనల సంద ర్భంగా పలు అంతర్జాతీయ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో.. ఆయా కంపెనీల ప్రతినిధులతోనూ రేవంత్ భేటీ అయ్యే అవకాశాలున్నాయి.

### సెప్టెంబరు మూడో వారంలో అసెంబ్లీ

చట్టసభల్లోకి ప్రవేశించే వయసును 21కి తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తీర్మానం చేసేందుకు ఆగస్టు 17-18 తేదీల్లో ఒక రోజు ప్రత్యేక అసెంబ్లీ సెషన్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది.

## 13 వేల మందితో థింసా నృత్యం నన్ను కదిలించింది: ప్రధాని మోదీ

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ 13 వేల మంది గిరిజన విద్యార్థినిలు, మహిళలు థింసా నృత్యం చేశారు. థింసా నృత్యంపై ప్రధాని మోదీ శనివారం మధ్యాహ్నం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. '13 వేల మంది చేసిన థింసా నృత్యం నన్ను కదిలించింది. ఈ అపూర్వ స్వాగతం ఏపీ ప్రజల ఆత్మీయతకు ప్రతీక. సాంస్కృతిక వారసత్వాన్ని థింసా ప్రతిబింబించింది. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవాన్ని.. థింసా నృత్యం చిరస్మరణీయంగా మార్చింది' అని రాసుకొచ్చారు.ప్రధాని మోదీ మరో పోస్టులో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం గురించి స్పందిస్తూ.. 'నా మిత్రుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. సెమికండక్టర్లు, ఐటీ, ఇన్నోవేషన్స్ వంటి రంగాలలో రాష్ట్రం అద్భుతమైన కృషి చేస్తోంది. ఇది రాష్ట్రంలోని యువతకు ప్రత్యేక ప్రయోజనాలను చేకూరుస్తుంది' అని రాసుకొచ్చారు. ఏపీ అభివృద్ధిపై స్పందిస్తూ.. 'కేంద్రంలో.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ఎంతో వేగంగా పని చేస్తోంది. మేము బ్లూ ఎకానమీ, నౌకాశ్రయాల అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి, ఇతర రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము' అని పేర్కొన్నారు.

## పతకాలు గెలిచిన అథ్లెట్లకు మోడీ శుభాకాంక్షలు

గ్లాస్గో: అన్వేషనేత్రం ప్రతినిధి

కామన్‌వెల్త్ గేమ్స్-2026లో భారత అథ్లెట్లు సత్తా చాటుతున్నారు. తాజాగా జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా రజత పతకం, యశ్వీర్ కాంస్య పతకం సాధించారు. వీరిద్దరిని అభినందిస్తూ.. ప్రధాని మోడీ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. "గ్లాస్గో వేదికగా కామన్‌వెల్త్ గేమ్స్‌లో నీరజ్ చోప్రా అద్భుతం చేశాడు. రజత పతకం అందుకొన్నాడు. నిలకడ, సంయమనం, స్ఫూర్తిని ప్రదర్శించాడు. అతడి విజయం ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసింది. మున్ముందూ ఇదే ఉత్సాహంతో సక్సెస్ అవ్వాలని ఆకాంక్షిస్తున్నా. కంగ్రాట్స్ యశ్వీర్. అద్భుతంగా పతకం సాధించావు. క్రీడపై నీకున్న ఆసక్తి, నిబద్ధతకు ఇదే తార్కాణం. యువ అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలిచావు" అని మోడీ పోస్టు చేశారు. "జూడో 57 కేజీల విభాగంలో రజతం గెలిచిన యామిని మౌర్య, డెకథ్లాన్ ఈవెంట్‌లో కాంస్యం సాధించిన తేజశ్విన్ శంకర్‌కు శుభాకాంక్షలు. జూడో పట్ల యామిని అభిరుచి అద్వితీయం. ఎక్కువ మంది యువత జూడో వైపు వచ్చేందుకు ఆమె విజయం బాటలు వేస్తుంది. ఇక పది ఈవెంట్లలో ఆల్ రౌండ్ ప్రదర్శన చేసిన తేజశ్విన్ కష్టానికి తగిన ప్రతిఫలం అందింది. మున్ముందూ ఇలానే కొనసాగాలని ఆశిస్తున్నా" అని మోడీ పేర్కొన్నారు.

## భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం..



అమరావతి:

భోగాపురం విమానాశ్రయ టర్మినల్ భవనాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు ఎయిర్ పోర్టు ను జాతికి అంకితం చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధాని వెంట ఉండి పాల్గొన్నారు. 15 నిమిషాల పాటు ఎయిర్ పోర్ట్ పనులను చంద్రబాబు, పవన్ తో కలిసి మోడీ టెర్మినల్ భవనాన్ని పరిశీలించారు. రికార్డు స్థాయిలో 13 వేల మందితో థింసా నృత్యం జరిగింది. థింసా నృత్యంతో ఘన స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ కారులో థింసా నృత్యాన్ని మోడీ తిలకించారు. బహిరంగ సభకు ప్రధాని నరేంద్రమోడీ చేరుకున్నారు. చంద్రబాబు నాయుడు మోడీకి బొబ్బిలి వీణను బహూకరించారు.

## 55.90 అడుగులకు గోదావరి నీటిమట్టం.. మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

భద్రాద్రికొత్తగూడెం, అన్వేషనేత్రం ప్రతినిధి

: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది. దాదాపు 15,84,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం గోదావరి వరదలపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలంలోకి వరద నీరు రాకుండా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి వరదలపై ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని మంత్రి సమీక్షిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ

హైడ్రా పునరుద్ధరించిన ఉప్పల్ నల్ల చెరువు జలకళను సంతరించుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్ నల్లచెరువు వరద నీరుతో నిండింది. భారీ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురికి కూపంగా మారిన ఈ చెరువును హైడ్రా పునరుద్ధరిస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ క్రమంలో వర్షాలు పడినప్పుడు వరద నీరు చెరువులోకి చేరేలా తక్కువ మొత్తంలో పారే మురుగు నీరు బైపాస్ చేసిన కాలువ లోంచి బయటకు పోయేలా కాలువలను హైడ్రా అభివృద్ధి చేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువున ఉన్న ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరు నల్ల చెరువుకు చేరింది. ఉప్పల్ నల్ల చెరువులో 10 ఎకరాలకు పైగా ఆక్రమణలు తొలగించి 70 ఎకరాల వరకు విస్తరించిన విషయం విదితమే. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో హైడ్రా ఈ చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తోంది. ఉప్పల్ నల్ల చెరువుకు ఎగువున ఉన్న నాచారం చెరువుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరేలా రెండు ఇన్లెట్లను హైడ్రా అభివృద్ధి చేసింది. అలాగే చెరువు నిండిన తర్వాత వరద నీరు సాఫీగా మూసీకి చేరేలా ఔట్ లెట్ కూడా తీర్చిదిద్దింది. నీటి నిల్వకే పరిమితం కాకుండా, ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యం, వినోదం కల్పించేలా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పటిష్టమైన మెయిన్ బండ్, పిల్లల కోసం ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా గడిపే ఆహ్లాదకరమైన ప్రదేశంగా ఉప్పల్ నల్లచెరువును తీర్చిదిద్దుతున్నారు. హైడ్రా తొలి దశలో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమైన చెరువుల్లో ఉప్పల్ నల్లచెరువు ఒకటి. ఇప్పటికే మూడు చెరువులు ప్రజలకు అంకితం కాగా, అదే తరహాలో ఉప్పల్ నల్లచెరువు కూడా త్వరలో నగరానికి మరో అందమైన జలవనరుగా మారనుంది.

## యువతరం కొత్త తరహాలో ఢిల్లీలో కదం తొక్కింది: కెటిఆర్

హైదరాబాద్:

ప్రధాని నరేంద్ర మోడీ ఎవరితో పెట్టుకోవద్దో వారితో పెట్టుకున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కొత్తతరానికి సమాజంపై ఎక్కువగా కమిట్ మెంట్ ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యువతరం కొత్త తరహాలో ఢిల్లీలో కదం తొక్కిందని కొనియాడారు. స్వేచ్ఛకు పరిమితులు ఉండకూడదని సూచించారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదని, మారిన పరిస్థితులకు అనుగుణంగా మారకపోతే ఔట్ డేట్ అయిపోతామని కెటిఆర్ హెచ్చరించారు. దేశంలో ఉన్న మీడియా సంస్థలన్నీ ఎవరో ఒకరికి వత్తాసు పలుకుతున్నాయని, వార్తను వార్తగా రాసే పరిస్థితి లేదని విమర్శించారు. కేంద్రమంత్రి తనయుడి లైంగిక దాడిని ఏ మీడియా కవర్ చేయలేదని, లగచర్ల దాడిలో రైతులపై కేసులు పెడితే ఏ మీడియా రాయలేదని మండిపడ్డారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్ స్టా పిల్లల్లో ఎవరూ గెలిచారో చూశామని, వచ్చే ఎన్నికల్లో 50 శాతం పైగా జెన్ జి ఓట్లు వేయబోతున్నారని అన్నారు. తప్పు జరుగుతున్నా రాయలేని పరిస్థితి దేశంలో ఉందని కెటిఆర్ ఎద్దేవా చేశారు.





ఈరోజు గోపాలగిరి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నర్సరీలో పెంచిన మొక్కలను గ్రామ ప్రజలందరికీ ఇంటికి ఐదు మొక్కలు చొప్పున మొక్కలు పంచడం జరిగింది. ఆ పంచిన మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పాలకవర్గం వారు ప్రజలందరినీ కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యనమల సావిత్రి శ్రీనివాస్ ఉప సర్పంచ్ ధర్మారపు మధు పంచాయతీ కార్యదర్శి సరిత రెడ్డి వార్డ్ మెంబర్స్ ధర్మారపు మహేష్ మోహన్ విజయ యాకయ్య వినోద యాకయ్య లక్ష్మీ ప్రసన్న కుమార్ ఎఫ్ఎ కృష్ణంరాజు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు డి మురళి బిక్షపతి సిహెచ్ డి సత్తయ్య సుశ్రుత ఫౌండేషన్ నిర్వాహకులు ఏ రవి ఎం అరవిందు టి ప్రకాష్ డి శ్రీనివాస్ డి వీరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల చేతికి మరో కీలక పౌర సేవ..

## తహశీల్దార్, మీ సేవా కేంద్రాల్లో 'ఫ్యామిలీ సర్టిఫికెట్'

కుటుంబ వివరాల ధ్రువీకరణకు ఒకే అధికారిక పత్రం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సభ్యుల వివరాలను ఒకే అధికారిక పత్రం







ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లి'ఫ్యామిలీ సర్టిఫికెట్'లిను అందుబాటులోకి తీసుకువచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి కర్వాన్ నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే ఉస్మాన్ బిన్ హాజరే మలక్పేట్ నియోజకవర్గంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే ఇంచార్జ్ షేఖ్ అక్బర్ మరియు షేఖ్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ రంగారెడ్డి జిల్లా ఎస్సి సెల్ చైర్మెన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలు రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం సహా వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందుతున్నాయన్నారు. ఈ కుటుంబాలకు సంబంధించిన సభ్యుల అధికారిక వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సమాచారాన్ని ప్రజలకు సులభంగా అందించేందుకు తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా 'ఫ్యామిలీ సర్టిఫికెట్' జారీ చేసే విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందని వెల్లడించారు. రాష్ట్రంలోని ఏ కుటుంబమైనా తమ కుటుంబ సభ్యుల వివరాలను ధ్రువీకరించుకోవాలనుకుంటే సమీప తహశీల్దార్ కార్యాలయం లేదా మీ సేవా కేంద్రాన్ని సంప్రదించి ఈ సర్టిఫికెట్‌ను పొందవచ్చన్నారు. విద్య, ఉద్యోగాలు, బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు లేదా ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కుటుంబ సభ్యుల వివరాలను కోరినప్పుడు ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్ అధికారిక ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలను కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. మరియు ఈ కార్యక్రమంలో షేక్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మరియు తదితరులు పాల్గొన్నారు









తేదీ : 02 – 08 – 2026 రోజు ఉదయం 10 గంటల నుండి 1 వరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ పెద్ద హాల్ లో " తెలంగాణ మాదిగ ఉద్యమ కారుల సమావేశం జరుగుతుంది ఉమ్మడి పది జిల్లాల మాదిగ ఉద్యమ కారులు . హాజరు కాగలరు.

ఇట్లు దేవని సతీష్ మాదిగ వీతీజూం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి
తెలంగాణ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు
అల్లారం రత్నయ్య మాదిగ వీతీజూం వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు మెదక్
మంకాలి రాంచంద్రం మాదిగ సీనియర్
వీతీజూం నాయకులు దైద శ్యామ్ సుందర్ మాదిగ
టీఎండీ రాష్ట్ర అధ్యక్షులు మోజెస్ మాదిగ వర్కింగ్ ప్రసిడెంట్
టీఎండీ బొల్లె సైదులు మాదిగ టీఎండీ వర్కింగ్ ప్రసిడెంట్









**హైదరాబాద్ :-**

సీనియర్ రిపోర్టర్ గా అనేక సంవత్సరాలు పత్రిక రంగములో అలుపెరగని యోధునిగా పనిచేస్తున్న ఆశోక్ గారి జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..












## ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్ల పంపిణీ.

## ప్రత్యేక పూజలు







**హైదరాబాద్:**



ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు కూకట్పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరం తెలంగాణ ప్రభుత్వం ఆషాడ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయాల అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణ కోసం మంజూరు చేసిన నిధులను ఆలయ కమిటీల ప్రతినిధులకు ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ఆషాడ మాస బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు.




అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పోలీసు హింసపై తీవ్ర వివాదం



కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో నిర్వహించిన 'ఛలో పార్లమెంట్ ' నిరసనపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం, లాఠీ ఛార్జి చేయడం, పెల్లెట్ గన్‌లను పేల్చడం వంటి కఠిన చర్యలకు పాల్పడడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్లమెంట్ సమావేశాల్లో ఈ వివాదం వాడివేడిగా సాగుతోంది. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని విపక్షనేత రాహుల్ గాంధీ ప్రశ్నించడమే కాక, కేంద్రహోం మంత్రి అమిత్ షా ఆదేశాలతోనే ఇది జరిగిందని, అందుకే సభకు రావడానికి అమిత్ షాకు ధైర్యం చాలడం లేదని కూడా గట్టిగా నిలదీశారు. ఈ నేపథ్యంలో పోలీస్‌ల చర్య పౌరహక్కులు, శాంతి భద్రతల మధ్య ఉన్న సన్నని గీతను, పోలీస్ అధికారుల పరిమితులను మరోసారి చర్చకు తెచ్చింది. ఇది భావప్రకటన స్వేచ్ఛను అణగదొక్కడమేనన్న విమర్శలు వస్తున్నాయి. పోలీస్ మార్గదర్శకాల ప్రకారం గుంపును చెదరగొట్టడానికి ముందుగా హెచ్చరికలు, ఆ తరువాత జలఫిరంగులు, బాష్పవాయువు ప్రయోగం చేయాలి. అప్పటికీ గుంపు అదుపులోకి రాకుంటే లాఠీఛార్జి చేయాలి. శరీరాన్ని తీవ్రంగా గాయపరిచేలా ఉండరాదు. ఆందోళనల వల్ల ప్రజలకు ప్రాణాపాయం తప్పదన్న పరిస్థితుల్లో మాత్రమే అది కూడా చివరి ప్రయత్నంగా పెల్లెట్ గన్స్‌ను ఉపయోగించాలి. భద్రత పేరుతో మితిమీరిన బలప్రయోగం చేయడం లేదా నిరసనలను అణచివేయడం ప్రజాస్వామ్య విలువలను దెబ్బ తీస్తుందని న్యాయస్థానాలు, ప్రజాసంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలకు అసౌకర్యం కలిగించినంతమాత్రాన నిరసనలను హింసగా భావించకూడదన్న అభిప్రాయం ప్రజాస్వామ్యవాదుల్లో వినిపిస్తోంది. జులై 20న ఢిల్లీలో నిరసనలపై పోలీస్‌ల చర్యలు, అలాగే బీహార్ లోని సివాన్‌లో జులై 25న నీట్ పేపర్ లీక్ ఆందోళనల్లో ఒక కానిస్టేబుల్ ఎకె 47 అసాల్ట్ రైఫిల్‌తో గాలిలో కాల్పులు జరిపిన సంఘటన పైనా దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. అదే సమయంలో పోలీస్ అధికారుల కుటుంబాలు తమపై నిరసనకారులు దాడిచేసి, దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్లపై కూడా విచారించడానికి సుప్రీం కోర్టు అంగీకరించింది. క్రూరంగా దమనకాండకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ అధికారుల కుటుంబాల నుంచి వచ్చిన పిటిషన్లపై విచారణ జరపడం వల్ల విశ్వసనీయత దెబ్బతింటుందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఏదేమైనా తగిన అనుమతితో నిర్దేశిత ప్రదేశాల్లో నిరసనలు పాటించాలని ఆంక్షలు విధించడం నిరసనకారుల ప్రాథమిక హక్కుకు విరుద్ధమవుతుందని భారత ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించడం గమనార్హం. నిరసనల అసలు లక్ష్యం ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, అసౌకర్యానికి గురి చేయడమే. నిరసనలు పూర్తిగా క్రమబద్ధంగా, ముందుగానే ఊహించేలా ఉండాలని కోరుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులపై పాలనా పరమైన ఆంక్షలను మోపడమే అవుతుంది. శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్రంపై ఉన్నప్పటికీ కేవలం ఆందోళన జరుగుతుందనే కారణంతో పోలీస్ మితిమీరి బలప్రయోగం చేయడం సమర్థనీయం కాదు. అదే సమయంలో ప్రతి అసౌకర్యం రాజ్యాంగం ద్వారా రక్షించబడదని గ్రహించాలి. ఆధునిక నగరాలు జనసాంద్రతతో నిండి ఉన్నాయి కాబట్టి శాంతియుతంగా ఎలాంటి నిరసనలు చేసినా, రాకపోకలను దిగ్బంధం చేసినా ఆందోళనలతో సంబంధం లేని వేలాదిమంది సాధారణ ప్రజలస్వేచ్ఛను హక్కులను కాలరాసే పరిస్థితి ఏర్పడుతుంది. అయితే నిరసనల వల్ల ప్రజలకు జరిగే తాత్కాలిక అసౌకర్యం వేరు, ఇతరుల హక్కులకు భంగం కలిగించే హింసవేరు. ఈ రెండింటి మధ్య తేటతెల్లమైన వ్యత్యాసాన్ని న్యాయస్థానాలు గుర్తించాలి. ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించడానికి, తమ గొంతును వినిపించడానికి సాగే ప్రజాందోళనలతో కొంతవరకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురుకావడం సహజం. ఇది ప్రజాస్వామ్యంలో నిరసనకు ఉండే రాజకీయ శక్తిలో భాగం. రాజ్యాంగం లోని ఏడవ షెడ్యూల్ ప్రకారం పోలీస్ వ్యవస్థ రాష్ట్ర జాబితాలోని అంశం కాబట్టి ప్రతి రాష్ట్రానికి తనదైన స్వతంత్ర విధానం ఉంటుంది. తరంతోపాటు మారిన స్వరం రాష్ట్రాలు వేర్వేరుగా శిక్షణ కల్పించడం, పరికరాలు వినియోగించడం, స్థాయిని పెంచుకోవడం, రికార్డుల నిర్వహణ తదితర నియమాలను అనుసరిస్తుంటాయి. అయితే భారీ జనసమూహాలను అదుపు చేయడానికి లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం, జనాలను బెదిరించడానికి గాలిలో కాల్పులు జరపడం వంటి తీవ్రమైన చర్యలకు సంబంధించి ఏ పరిస్థితుల్లో, ఏ పరిమితుల్లో ఉపయోగించవచ్చునో అన్న విధానాలపై స్పష్టమైన అనుమతులు ఇచ్చేందుకు ఒక జాతీయ స్థాయి ప్రామాణిక విధానం అవసరం అన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. లాఠీచార్జీలను ఎందుకు చేయవలసి వచ్చిందో తప్పనిసరిగా రికార్డు చేయాలి. బలప్రయోగం వినియోగించిన తరువాత గాయపడిన వారికి తక్షణం వైద్యసాయం అందజేయడం, ఆధారాలను భద్రపర్చడం, హింసాత్మక సంఘటనలు జరిగితే స్వతంత్రంగా విచారణ జరిపించడం ఇవన్నీ జాతీయ స్థాయి ప్రామాణిక విధానంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా దేశం లోని పోలీసుల్లో 70 శాతం పైగా అణచివేసే చర్యల్లో తమకు స్వేచ్ఛ కల్పించాలని కోరుకోవడం విశేషం. 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 8276 మంది పోలీస్ సిబ్బందిని స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా సర్వే చేయగా 70 శాతం మంది కన్నా ఎక్కువ మంది పోలీసులు తమ విధులను కచ్చితంగా నిర్వహించడంలో శిక్ష పడుతుందన్న భయం లేకుండా, కోర్టు ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా తమకు బలప్రయోగం చేసే అవకాశం ఉండాలని కోరుకోవడం చర్చనీయాంశమవుతోంది.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హెూండా రెండు



దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హెూండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హెూండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

## వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ : పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**


# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ. 70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ. 73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ. 82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.






స్వాతంత్ర్య పోరాట పితామహుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా నివాళులు అర్పిస్తూ
మీ..చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్...

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఎదురడ్డి పోరాడుదాం

## ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు కార్మికులకు పిలుపు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు:01 (అన్వేషనేత్రం):**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు అన్నారు. శనివారం సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని రిధికా ఇన్ హోటల్లో జరిగిన ఏఐటియుసి జిల్లా మూడవ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐటియుసి జిల్లాలో 31 సంఘాలు, 10 రాష్ట్ర సంఘాలతో ఐదు వేల సభ్యత్వాలతో బలమైన యూనియన్ గా జిల్లాలోకార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. గతంలో పోరాట సాధించుకున్న అనేక హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం




కాలరాస్తుందని, 8 గంటల పని విధానం రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని, సమస్యల పరిష్కారం కోసం చివరి అస్త్రంగా సమ్మెలు చేస్తున్నామని, అయితే సమ్మె చేయడం కూడా చట్ట విరుద్ధంగా ప్రకటించి సమ్మె చేసిన వారిని జైల్లో పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని కార్మిక వర్గాలంతా ఏకం కావాలని నియంతృత్వ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో అందరం పోరాడితేనే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, దానివల్ల అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని అదేవిధంగా హమాలీ సంక్షేమ బోర్డు, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని అన్నారు. ఈ మహాసభలో కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. పిఎఫ్ మీద ఈఎస్ఐ మీద సీలింగ్ ఎత్తివేయాలని, ఆయన సూచించారు.

ఏఐటియుసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఎం రేవంత్ రెడ్డి కార్మికుల సమస్యల మీద ఎటువంటి నిర్ణయాలు తీసుకోవట్లేదని వేతనాలు పెంచడం లేదని గత ప్రభుత్వాలు చేసిన అప్పుల మూలంగా తమ వద్ద నిధులు లేవని చెప్తున్నారని ఆయన అన్నారు. అయితే ఉద్యోగ వేతనాల పెంపు, కాంట్రాక్ట్ కార్మికులు, అంగన్ వాడి కు, ఆశావర్కర్లకు కనీస వేతనాలు




చెల్లించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ మహాసభలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, ధూళిపాల ధనుంజయ నాయుడు, దేవవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్ చామల అశోక్ కుమార్, దంతాల రాంబాబు బూర వెంకటేశ్వర్లు గుగులోతు రాజారామ్ తిరుపురం సుధాకర్ రెడ్డి, నిమ్మల ప్రభాకర్, స్వప్న కవిత గోపమ్మ ఖమ్మంపాటి రాము, ఎడవెల్లి శ్రీకాంత్, సాయిబాబు, బి శ్యాంసుందర్ ఎస్ కే లతీఫ్, బూర సైదులు సిపిఐ సీనియర్ నాయకులు ఖమ్మం పాటిఅనంతయ్య సారి రాఘవరెడ్డి దంతాల పద్మ రేఖ తదితర కార్మికులు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులు ఆగస్టు 10 న నల్ల దినం గా పాటించాలి

### బిషప్ దుర్గం ప్రభాకర్బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు, రెవ. డా. శాంసన్ మామిడి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 01 ( అన్వేషనేత్రం ):**

దళిత క్రైస్తవులు ఆగస్టు 10 తారీకుని నల్ల దినం గా పాటించాలని తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ చైర్మన్ రెవ. డా. శాంసన్ మామిడి, రెవ. బి. జోవహర్ పాల్, బ్రదర్ మీసాల ప్రభుదాసు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోని రిజర్వేషన్ సంక్షేమ వ్యవస్థలో మత వివక్షకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ భారతదేశంలోని దళిత క్రైస్తవులు దళిత ముస్లింలు ఆగస్టు



10వ తేదీని "నల్ల దినం"గా పాటించాలని ఆ రోజు ఉ. 10:30 గంటలకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు క్రైస్తవులు పాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిస్తూ 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ఆగస్టు 10 న , భారతదేశపు మొదటి రాష్ట్రపతి డా.రాజేంద్ర ప్రసాద్, రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తర్వుపై సంతకం చేశారనీ ఈ ఉత్తర్వు ప్రకారం, మొదట్లో హిందూ మతాన్ని ఆచరించే వ్యక్తులను మాత్రమే షెడ్యూల్డ్ కుల సభ్యులుగా గుర్తించవచ్చని పేర్కొనబడిందనీ. తదనంతర సవరణలలో సిక్కులను 1956లో, బౌద్ధులను 1990లో చేర్చినప్పటికీ, క్రైస్తవ ఇస్లాం మతాలలోకి మారిన నిమ్న కులాల వారిని షెడ్యూల్డ్ కుల హోదా నుండి మినహాయించడం కొనసాగిందనీ. దీనివల్ల దళిత క్రైస్తవులకు వారికి విద్య ప్రభుత్వ ఉద్యోగాలలో చట్టబద్ధమైన కోటాలు అందకుండా పోయాయనీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డైనమినేషన్ బేధం లేకుండా క్రైస్తవులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్రభుత్వ అధికారులకు శాంతియుతంగా వినతిపత్రాలు అందజేయాలని తెలిపారు. కార్యక్రమం లో సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ.డా. జలగం జేమ్స్, సీనియర్ పాస్టర్ రెవ. గుంటూరు బాబురావు, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ గండమళ్ళ ప్రేమ్ కుమార్, పాస్టర్ పెరుమాళ్ళ ప్రసన్న కుమార్, రెవ. తడంకి కిరణ్ బాబు, రెవ. పుల్లూరు బోయాజ్ పాల్గొన్నారు.


## జిల్లా కోర్టులో ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏర్పాటు చేయాలి

**ఘనంగా జడ్జిమెంట్ డే వేడుకలు**

**బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట జిల్లా కోర్టులో ఎస్సీ, ఎస్టీ కోర్టును ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్ అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు సమీపంలో జడ్జిమెంట్ డే సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దపుకు మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కోర్టుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (పీపీలు), గవర్నమెంట్ ప్లీడర్లు (జీపీలు) నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా కోర్టులో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టును ఏర్పాటు చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీను, మందుల శ్రీను, దపుకు వంశీ, ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల రాజన్న మాదిగ, చిన్న శ్రీరాములు, ఎర్ర వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.




## జెన్- జీ యువతకు కంగనా రనౌత్ క్షమాపణలు చెప్పాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు:01 ( అన్వేషనేత్రం ):**

ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద క్రాక్రోచ్ జనతా ఆధ్వర్యంలో జరిగిన చారిత్రాత్మక పోరాటంలో పాల్గొన్న యువత గురించి విద్యార్థుల గురించి కారు చౌక కూతలు కూసిన సినీనటి,బిజెపి ఎంపీ కంగనా రనౌత్ బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో జరిగిన సూర్యాపేట నియోజకవర్గస్థాయి బీసీ హక్కుల సాధన సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెన్ జీ ఉద్యమం గురించి, నిరసన కారులను ఉద్దేశించి మురికి కాలువ తరం (ఎబ్వతీ స్రవఅవతీఫ్అశీఅ ) అని వ్యాఖ్యానించిందని కాక్రోచ్లను చూస్తే కక్కోస్తుందని, తన



జీవితంలో ఇంత అసహ్యకరమైన సంఘటనలు చూడలేదని వారిని ఎవరు కన్నారో, ఎవరు పెంచుతున్నారో అర్థం కాలేదని వ్యాఖ్యానించడం ఆమె మూర్ఖత్వానికి పరాకాష్ట అని అయినా బిజెపి ఎంపీలకు ఇంతకంటే సంస్కారంవంతం అయిన మాటలు వస్తాయని ఎలా అనుకుంటామని అన్నారు సౌరవ్ దాస్ పనికిరాని వాడని,నిరుద్యోగి అని 28 ఏళ్ల అతను విద్యార్థి ఎలా అవుతాడని వ్యాఖ్యానించడం చూస్తుంటే బిజెపి అధినాయకత్వం దృష్టిలో పడాలని తాపయత్రయపడుతున్నట్టుగా ఉన్నదని ఆమె ఏదైనా మంత్రి పదవి ఆశిస్తున్నదా అని అనుమానం వస్తున్నదని, ప్రపంచ వ్యాప్తంగా కాక్రోచ్ ఉద్యమానికి పెద్ద ఎత్తున మద్దతు లభించింది అని మనదేశంలోని సినిమా వాళ్లు క్రీడాకారులు అన్నా హజారే లాంటి ఉద్యమకారులు సంఘీభావంగా నిలిచారని అందువల్ల ఆమె వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు జన్ -జీ ఉద్యమంలో పాల్గొన్న మహిళల అత్యంత అభ్యంతరకర భాషలో మాట్లాడడం ఆమె దిగజారుడు తనానికి నిదర్శనం అని ఉద్యమంలో పాల్గొన్న మహిళలు కనీసం హౌస్ వైఫ్ కు కూడా పనికి రారని వ్యాఖ్యానించడం తగదని జన్ -జీ మహిళలతో వివాదానికి దిగడం ద్వారా తన స్థాయిని తానే దిగదార్చుకున్నారని వ్యాఖ్యానించారు

కంగనా రనౌత్ కు ఇలా మాట్లాడడం కొత్తేమీకాదని

2020 సంవత్సరంలో రైతు ఉద్యమంలో పాల్గొన్న మహిళలను వంద రూపాయల కోసం ఉద్యమంలో కూర్చున్నారని అవమానిస్తే సిఐఎస్ఎఫ్ జవాను కుల్విందర్ కౌర్ కంగనా చెంప పగలగొట్టారని, బహుశా ఆ విషయం కంగనా మరిచిపోయినా దేశ ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆయన గుర్తు చేశారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, రాజారాం,, నాయకులు ముత్యాల భాస్కర్,జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్,,ఎస్కే మీరా సాహెబ్ పాల్గొన్నారు.

## ప్రపంచ మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి.. జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 01 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్) "ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ చైతన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అనేది సమాజానికి ఒక పెద్ద శాపమని, దీనిని రూపుమాపడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.నేటి ఆధునిక కాలంలో అమ్మాయిలు, యువతులు సోషల్ మీడియా వాడకంలోనూ, కొత్త పరిచయాల విషయంలోనూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ఉపాధి, మరియు ఉద్యోగాల మోసపూరిత మాటలు చెప్పే అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని చదువు చెబుతుంది. మహిళలు మరియు బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, హెల్ప్లైన్ నంబర్లను (ఉదాహరణకు: 1098, 181) అందుబాటులో ఉంచడం, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అధైర్యపడకుండా ధైర్యంగా ఎదుర్కొంటారు, ఉపాధ్యాయులకు లేదా కుటుంబ సభ్యులకు వెంటనే తెలియజేయాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్ ఏంటిఎస్ భవ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మానవ అక్రమ రవాణా వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన సదస్సు విద్యార్థులలో ఎంతో చైతన్యాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## అమెరికాలో జరిగిన 19వ ఆటా మహాసభల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు..





అమెరికాలోని బాల్టిమోర్ నగరంలో ఘనంగా నిర్వహించిన 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) మహాసభల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, హెచ్ జే ఆర్ ఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరియు శాసన మండలి చైర్మెన్ గుత్తా శు ఖేందర్ రెడ్డి ప్రత్యేక అతిథిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, ప్రవాస తెలంగాణవాసులతో ఆమె ఆత్మీయంగా సమావేశమై వారి అభిప్రాయాలు, అనుభవాలను తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో ప్రవాస భారతీయుల పాత్ర ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.అలాగే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి భాష, సంస్కృతి, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఆటా సంస్థ సేవలను ఆమె అభినందించారు. ఈ మహాసభల్లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, కళాకారులు, ప్రవాస తెలుగు కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరోను జయప్రదం చేయండి

## విబిజిరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవరకొండ యాదగిరి డిమాండ్

నాగారం:కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జరిగే జైల్ బరో ను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవరకొండ యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఆగస్టు 10న జరిగే జైలు పరువును విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం చేసుకోవడం మూలంగా ఆదేశము నుండి పాలు, వంటనూనె, పత్తి, కూరగాయలు దిగుమతి చేసుకోవడం వల్ల మన భారత దేశంలో ఉన్న రైతాంగం పూర్తిగా దివాలా తీస్తుందనిఆవేదన వ్యక్తం చేశారు.




స్వేచ్ఛ వాణిజ్య వ్యాపారం వల్ల మన దేశ రైతాంగానికి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించదని దాని మూలంగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వి బి జి రాంజీ పేరుతో కొత్త బిల్లు తీసుకువచ్చిందని ఈ బిల్లు వ్యవసాయ కార్మికులకు తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయాలన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ దేశంలో ఉన్న కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడులుగా విభజిస్తూ కార్మిక హక్కులను కలరాస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యవసాయ కార్మిక రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా లక్షలాదిమంది ప్రజానీకం జైల్ బరో కార్యక్రమం లో పాల్గొని జైలుకు వెళ్లాలని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన పోరాటం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో భూమిలేని పేద వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఏడాదికి 12,000 రూపాయలు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శ్రీధర్, సురేష్, మల్లయ్య, ఏలేందర్, ఉపేందర్, సోమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందనపల్లికి కోటి వరాలు.. డంపింగ్ యార్డు తరలింపు, విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి చర్యలు.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ





**నల్లగొండ, ఆగస్టు 1 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్లగొండ మండలం చందనపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం చందనపల్లి గ్రామంలో పర్యటించిన మంత్రి, గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొని గ్రామస్తుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రధాన సమస్యగా ఉన్న చెత్త నిల్వ కేంద్రాన్ని జనావాసాలకు దూరంగా తరలించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ఇప్పటికే రూ.1.50 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొంత స్థలం ఉన్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో గుడిసెలు లేని పరిస్థితి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. గ్రామంలో విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నెల రోజుల్లో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులను ప్రారంభిస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి ఒక విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఇప్పటికే రాష్ట్రంలోని 70 శాతం గ్రామాల్లో ఉపకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చందనపల్లిలో నిర్మాణంలో ఉన్న వివో భవనాల పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పాఠశాలలో కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రామంలోని మహిళా సంఘాలకు రూ.1.50 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, ఆర్‌డీఓ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్‌ఈ పి. మోహన్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మి, మాజీ జెడ్పీటీసీలు గుమ్మల మోహన్‌రెడ్డి, లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెద్ది గోవర్ధన్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్--12వలో 124 మంది చిన్నారుల రక్షణ.. 108 మంది యజమానులపై కేసులు నమోదు.. ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,ఆగస్టు 1 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--12వ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పోలీసులు విశేష ఫలితాలు సాధించారు. నెల రోజుల పాటు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో 124 మంది చిన్నారులను రక్షించి, వారిని పనిలో పెట్టుకున్న 108 మంది యజమానులపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ కమిటీ తదితర శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లులు, బేకరీలు, హోటళ్లు, వర్క్‌షాపులు, పరిశ్రమలు, నిర్మాణ ప్రాంతాలు, ఇతర వాణిజ్య సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో 124



మంది బాలలను గుర్తించి సంరక్షించగా, వారిలో 122 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు. చిన్నారులను అక్రమంగా పనుల్లో నియమించిన 108 మంది యజమానులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టారు. రక్షించిన చిన్నారుల్లో ఎక్కువ మంది బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారిగా గుర్తించారు. వీరిలో పలువురు రైస్ మిల్లులు, బేకరీలు, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సంరక్షించిన బాలలను బాలల సంక్షేమ కమిటీ ఎదుట హాజరుపరిచి వారి కుటుంబ వివరాలను సేకరించారు. చట్టపరమైన నిబంధనల మేరకు కొందరిని తల్లిదండ్రులకు అప్పగించగా, అవసరమైన వారికి సంరక్షణ గృహాల్లో ఆశ్రయం కల్పించారు. వారి విద్య, పునరావాసం, భవిష్యత్ సంక్షేమం కోసం సంబంధిత శాఖల ద్వారా చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, ఆరోగ్యం, సురక్షితమైన బాల్యం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎలాంటి పనుల్లోనూ నియమించడం చట్టవిరుద్ధమని, 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలలను ప్రమాదకర పరిశ్రమల్లో పనిలో పెట్టుకోవడం కూడా నేరమని స్పష్టం చేశారు. బాల కార్మికులను నియమించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. తమ పరిసరాల్లో బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గమనించినా, చిన్నారులు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నట్లు తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు, డయల్--100/112 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ ముస్కాన్--12వ విజయవంతానికి అదనపు ఎస్పీ రమేష్ పర్యవేక్షణలో డీసీఆర్‌బీ సీఐ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు పనిచేశాయి. బాలల రక్షణలో కీలక పాత్ర పోషించిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఎస్ఐ అంజలి, సిబ్బంది, కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి గణేష్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శోభారాణి, సిబ్బందిని ఎస్పీ అభినందించారు

# విద్యార్థులపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.. సీఎం క్షమాపణ చెప్పాలని బీజేవైఎం డిమాండ్

**నల్లగొండ, ఆగస్టు 1 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర పిలుపు మేరకు నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియార స్తంభం కూడలిలో శనివారం విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు అంబాలపల్లి సుభాష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబాలపల్లి సుభాష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత పదవిలో ఉన్న ముఖ్యమంత్రి విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం తగదన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులను కించపరిచే వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను



మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో గుంటకంపడు మధు, కున్నాలు నాగరాజు, బుడిగ భరత్, పుబ్బ మంగ, నెల్లికంటి గోపి, బొడ్డు వంశీ, ఆకిరినపల్లి సైదులు, పాలకూరి రమేష్, దామనగారి అజయ్, బుచ్చం ఆనంద్, కారంపూడి సాయి కుమార్, సెలవేరు నాగరాజు, దేశోజు శివశంకర్, గడ్డం సాయి, మేకల అనిల్, నాగరాజు, చందు, శంకర్, భాను, మని, నాని తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ రోడ్డులో ఆక్రమణలపై ఉక్కుపాదం

## 46 అక్రమ నిర్మాణాల తొలగింపు.. మూడు ప్రధాన కూడళ్లకు విముక్తి.. కమిషనర్ బి.వంశీకృష్ణ

నల్లగొండ, ఆగస్టు 1 (అన్వేషనేత్రం ప్రతినిధి): నల్లగొండ నగరంలో ట్రాఫిక్ సమస్యల నివారణ, పాదచారుల సౌకర్యం, ప్రజా రహదారుల పరిరక్షణ లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. కమిషనర్ బి. వంశీకృష్ణ ఆదేశాల మేరకు దేవరకొండ రోడ్డులో శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించారు. డీఈఓ కార్యాలయం నుంచి దుప్పలపల్లి రోడ్డు వరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రధాన రహదారిపై ఉన్న సుమారు 46 ఆక్రమణలను తొలగించారు. అలాగే మూడు ముఖ్యమైన కూడళ్లను పూర్తిగా ఖాళీ చేయించి వాహనాల రాకపోకలకు, ప్రజల నడకకు అనుకూలంగా మార్చారు. రహదారులు, కూడళ్లు, పాదచారుల మార్గాలపై ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలు, ఇతర అడ్డంకులను తొలగించారు. ఈ సందర్భంగా రహదారుల వెంట వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులకు అధికారులు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పాదచారుల మార్గాలు, రోడ్లపై షెడ్లు, బోర్డులు, ప్రకటన ఫ్లెక్సీలు, తోపుడు బండ్లు, వస్తువుల ప్రదర్శనలు వంటి వాటిని ఏర్పాటు చేయవద్దని సూచించారు. పాదచారుల కోసం కేటాయించిన మార్గాలను ఆక్రమించడం వల్ల ప్రజలు రోడ్డుపై నడవాల్సి వస్తోందని, దీనివల్ల ప్రమాదాల




ముప్పు పెరుగుతోందని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దృష్ట్యా ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రధాన రహదారుల వెంట వ్యాపారం నిర్వహిస్తున్న వారు తమ ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని, అవసరమైతే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. నగరాన్ని పరిశుభ్రంగా, సురక్షితంగా, క్రమబద్ధంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలను ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాలు, కూడళ్లలో నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించి ప్రజా స్థలాలను ఆక్రమణల రహితంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు... రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

నల్లగొండ, ఆగస్టు 1 (అన్వేషనేత్రం ప్రతినిధి): భద్రతా పరిరక్షణలో ముందడుగు వేస్తూ, చైతన్య కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న నల్గొండ వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రాజశేఖర్ రెడ్డి సేవలు అభినందనీయం. ప్రజల భద్రతే ప్రధాన ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తూ, చట్ట పరిరక్షణతో పాటు సమాజంలో బాధ్యతాయుతమైన పౌర చైతన్యాన్ని పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. మాదకద్రవ్యాల నిర్మూలన, అంతర్జాల నేరాలపై అప్రమత్తత, రహదారి భద్రత, మహిళలు--చిన్నారుల రక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో భరోసా కల్పిస్తున్నారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయి. నిజాయితీ, నిబద్ధతతో ప్రజాసేవకు అంకితమైన ఆయన సేవా ప్రస్థానం స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడుతున్నారు. సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరిన్ని విజయాలు అందుకోవాలని, ప్రజల రక్షణ కోసం ఆయన చేస్తున్న సేవలు నిరంతరం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ప్రజల కోసం... చట్టం కోసం... ప్రజలతో ఎల్లప్పుడూ అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఎం. రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు.

దేవరకొండ యాదగిరి
అన్వేషనేత్రం జిల్లా రిపోర్టర్



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట

## ఆకట్టుకోలేకపోయిన బాబర్ ఆజం




వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆట ముగిసేసరికి పాకిస్థాన్ 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం 23 పరుగులకు ఔటవ్వగా.. షాన్ మసూద్ 88 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాదాపు మూడేళ్ల విరామం అనంతరం టెస్ట్ క్రికెట్లో పాక్ కెప్టెన్‌గా తిరిగొచ్చిన బాబర్ ఆజం.. బ్యాటింగ్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టు రెండో రోజు ఆటలో బాబర్ ఆజం కేవలం 23 పరుగులకే ఔటయ్యాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి పాకిస్థాన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 48 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసి.. ఆతిథ్య జట్టు కంటే ఇంకా 112 పరుగుల వెనుకబడి ఉంది.జులై 2023 తర్వాత తొలిసారిగా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం క్రీజులో మంచి ఫామ్ లో కనిపించాడు. బాబర్ ఆజం తన 38 బంతుల ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు కొట్టాడు. కానీ వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. బాబర్ ఆజం తన చివరి టెస్ట్ సెంచరీని దాదాపు నాలుగేళ్ల క్రితం కరాచీలో న్యూజిలాండ్‌పై సాధించాడు. బాబర్ ఆజం ఇప్పటివరకు 63 టెస్ట్ మ్యాచ్‌లలో 42.49 సగటుతో 4504 పరుగులు సాధించాడు, ఇందులో తొమ్మిది సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కెమర్ రోచ్ బౌలింగ్‌లో ఓపెనర్ అజాన్ ఒవైస్ డకౌట్ అవ్వడంతో పాకిస్థాన్‌కు పేలవమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత మాజీ కెప్టెన్ షాన్ మసూద్, ఇమామ్-ఉల్-హక్(63) రెండో వికెట్‌కు అద్భుతమైన 155 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షాన్ మసూద్ 137 బంతుల్లో 11 ఫోర్లతో 88 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా.. అప్పుడే క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ సల్మాన్ అఘా ఇంకా తన ఖాతా తెరవలేదు. అంతకుముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 311 పరుగుల వద్ద ముగిసింది. వికెట్ కీపర్ షాయ్ హోప్ (92 పరుగులు), కావెమ్ హాడ్జ్ (84 పరుగులు) జట్టును బలమైన స్కోరుకు చేర్చారు. పాకిస్థాన్ తరపున ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ అలీ అద్భుతంగా బౌలింగ్ చేసి 50 పరుగులకు 4 వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్ 63 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు.

## వెస్టిండీస్ పర్యటనను పాకిస్థాన్ ఘోర పరాజయం

### వెస్టిండీస్ చేతిలో 90 పరుగుల తేడాతో పాకిస్థాన్ చిత్తు

### డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో పాతాళానికి పాక్


వెస్టిండీస్ పర్యటనను పాకిస్థాన్ ఘోర పరాజయంతో ప్రారంభించింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో పాకిస్థాన్ శుభారంభం చేయలేకపోయింది. మంగళవారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన వెస్టిండీస్ 90 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది.పూర్తిగా పేస్ ఆధిపత్యం నడిచిన ఈ మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్లే 40 వికెట్లు పడగొట్టారు. 211 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 120 పరుగులకే కుప్పకూలింది. వెస్టిండీస్ పేసర్ జైడెన్ సీల్స్(5/20) ఐదు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు చేయగా.. పాకిస్థాన్ 282 పరుగులకు ఆలౌటైంది.29 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన వెస్టిండీస్ 181 పరుగులకు ఆలౌటైంది. దాంతో పాక్ ముందు 211 లక్ష్యం నమోదు కాగా.. పాక్ ఛేదించలేకపోయింది. విదేశాల్లో పాకిస్థాన్‌కు ఇది వరుసగా 8వ ఓటమి. ఈ ఘోర పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో పాకిస్థాన్ పాతాళానికి పడిపోయింది.ఈ డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో ఇప్పటి వరకు 5 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పాక్.. ఒకే ఒక్క విజయం, 6.66 విన్నింగ్ పర్సంటేజీతో అట్టడుగు స్థానంలో నిలిచింది. వెస్టిండీస్ 11 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 22.73 విజయాల శాతంతో 8వ స్థానంలో కొనసాగుతోంది. భారత్ 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచి, ఒకటి డ్రా చేసుకొని 48.15 విన్నింగ్ పర్సంటేజీతో ఐదో స్థానంలో నిలిచింది. 8 మ్యాచ్‌ల్లో 7 విజయాలు, 87.50 విన్నింగ్ పర్సంటేజీతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా..4 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు, 75 విన్నింగ్ పర్సంటేజీతో సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 72.22 విన్నింగ్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతుండగా.. 4 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 58.33 విజయాల శాతంతో నాలుగో స్థానంలో నిలిచింది. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే శ్రీలంకతో రెండు టెస్ట్ సిరీస్‌లతో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాపై విజయాలు సాధించాలి.

## ఆర్చర్‌కు చుక్కలు చూపించిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026 సీజన్లో ప్రస్తుతం క్రికెట్ అభిమానులందరి నోటో వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే దిగ్గజ బౌలర్లను తన బ్యాటింగ్ పవర్‌తో భయపెడుతున్న ఈ రాజస్థాన్ రాయల్స్ 'వండర్ బాయ్' నేడు గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు నెట్స్‌లో బీభత్సం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలి చూస్తుంటే.. అప్పుడే అంతర్జాతీయ స్థాయి అనుభవం ఉన్న ఆటగాడిలా కనిపిస్తున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ 46 సెకన్ల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఇందులో ఇంగ్లాండ్ స్టార్ పేసర్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకరైన జోఫ్రా ఆర్చర్ వేస్తున్న నిప్పులు చెరిగే బంతులను వైభవ్ ఏమాత్రం తడబడకుండా ఎదుర్కోవడం విశేషం. సాధారణంగా జోఫ్రా ఆర్చర్ వేగానికి దిగ్గజ బ్యాటర్లే డిఫెన్స్‌లో పడతారు. కానీ వైభవ్ సూర్యవంశీ మాత్రం క్రీజులో నిలబడి భారీ సిక్సర్లు, క్లాసీ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ వీడియో చూసిన అభిమానులు.. జోఫ్రా ఆర్చర్‌నే వదలని ఈ కుర్రాడిని ఆపడం ఎవరి తరమని చర్చించుకుంటున్నారు. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే సీఎస్కే బౌలర్లపై వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ఆ మ్యాచ్‌లో 305.88 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో కేవలం 17 బంతుల్లో 52 పరుగులు సాధించి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు ఉండటం గమనార్హం.వైభవ్ సూర్యవంశీ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఆడిన కేవలం 8 మ్యాచ్‌ల్లోనే వైభవ్ 304 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 218.70గా ఉందంటేనే అతని దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.


అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## చకచకా స్పిరిట్ షూటింగ్ పూర్తి

### వందరోజుల్లో పూర్తి చేసేలా ప్లాన్




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలింనగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్ట్‌ల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బ్జడెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బ్జడెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

## సింహాద్రి సన్నివేశంపై రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్య

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత గుర్తింపు పొందిన భారతీయ దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' వంటి చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు మహేష్ బాబు హీరోగా తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ వారణాసి తో మరోసారి ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. విదేశాల్లో నిర్వహిస్తున్న ప్రమోషనల్ ఈవెంట్లలో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన ఓ ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళి.. సినిమా నిర్మాణంలో ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కించిన 'సింహాద్రి' చిత్రంలోని ఓ కీలక సన్నివేశాన్ని రాజమౌళి ప్రస్తావించారు. 'సింహాద్రి' సినిమాలో హీరో ఒక మంచి వ్యక్తిని చంపాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సాధారణంగా హీరో చేత అలాంటి పని చేయించడం ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారనే సందేహాలు తన కుటుంబ సభ్యులు, టీమ్‌లో చాలామందికి ఉన్నాయని చెప్పారు. అయితే కథలో ఆ సంఘటన వెనుక బలమైన కారణం ఉందని, ఆ మంచి వ్యక్తిని హీరో చంపకపోతే వేలాది మంది అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని ఆయన వివరించారు.

## 8న గ్రాండ్‌గా టాక్సిక్ ట్రైలర్ లాంచ్ ప్లాన్

యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434